

# స్పృహ ఎడ్యుకేషనల్ ఎంపవర్మెంట్ ట్రస్ట్

**ఎ మిషన్ టు వర్డ్స్ అంబేద్కర్ విజన్**

E-mail : spruhaeg2024@gmail.com

Registered No : 99/2024

**అంబేద్కర్ కృషితో లబ్ధి పొంది అంబేద్కర్ ఆశయ సాధన కోసం ఏర్పడిన ట్రస్టు**

## ట్రస్ట్ యొక్క ఆశయాలు

1) ట్రస్ట్ యొక్క ఆశయాలు అంబేద్కర్ అందించిన ఫలాలు అనేకులకు కాకపోయినా కనీసం ప్రతిభ ఉండి ఆర్థిక స్తోమత మరియు సరైన మార్గదర్శకం లేక, ఉన్న అవకాశములను అందిపుచ్చుకోలేకపోతున్న అట్టడుగు వర్గాల అనాధలు, సింగిల్ పేరెంట్స్ ఉన్న పిల్లలు, మరియు నిరుపేదలను గుర్తించి వారికి ఉన్నత విద్యలు చదివించి మరియు కెరీర్ గైడెన్స్ ఇప్పించి ఉత్తమ మరియు ఉన్నత పౌరులుగా తీర్చిదిద్దుటకు ఈ ట్రస్ట్ ఏర్పాటు చేయడం జరిగింది.
2) ఈ ట్రస్టు ద్వారా రాబోయే 10 సంవత్సరాలలో 100 మంది IITan లను మరియు 50 మంది డాక్టర్లను తయారు చేయుట ట్రస్ట్ యొక్క ముఖ్య ఉద్దేశము
3) ఈ ఆశయ సాధన కోసం భావ సారూప్యం కలిగిన ఉద్యోగుల, ఉపాధ్యాయుల, వ్యాపారస్తుల, మరియు సంస్థల యొక్క సహకారంతో అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం మేము సైతం మా వంతు ప్రయత్నం చేయుటకు ఈ ట్రస్టు కృషి చేస్తుంది

## 2025-2026 విద్యా సంవత్సరంలో కార్పోరేట్ కళాశాలల్లో ఇంటర్మీడియట్ ఉచిత విద్యకోసం ప్రవేశ ప్రకటన

✦ 2025 - 26 సంవత్సరంలో ఇంటర్మీడియట్ కోర్సు నందు 100% స్కాలర్షిప్ తో చదివించుటకు 2024 - 25 విద్యా సంవత్సరంలో SSC ఉత్తీర్ణులైన అభ్యర్థుల నుండి ఉచిత ప్రవేశం కొరకు దరఖాస్తులు కోరడమైనది

✦ ఆసక్తి కలిగిన విద్యార్థులను ఎంపీసీ మరియు బైపీసీ గ్రూపులలో చదివించడం జరుగుతుంది.

✦ వ్రాత పరీక్షలో సెలెక్ట్ అయిన విద్యార్థులను రాజమండ్రి, కాకినాడ విజయవాడలోని ప్రైవేట్ కార్పొరేటు కళాశాలలో చదివించడం జరుగుతుంది.

✦ సెలెక్ట్ అయిన విద్యార్థులు పూర్తిగా రెసిడెన్షియల్ వసతితో ఉచితముగా ఇంటర్ విద్య అందించబడుతుంది

✦ ఇంటర్ విద్యతో పాటు ఐఐటి జేఈఈ నీట్ లకు కోచింగ్ ఇప్పించబడును

✦ ఇంటర్ తర్వాత IIT, NIT, JNTU మరియు AIMS, మరియు JIPMER వంటి జాతీయస్థాయి ఇంజనీరింగ్, మెడికల్ కాలేజీలలో చదివేటప్పుడు స్కాలర్షిప్లు కూడా ఏర్పాటు చేయడం జరుగుతుంది.

## దరఖాస్తు విధానము

✦ ఆసక్తి కలిగిన విద్యార్థులు స్పృహ ట్రస్ట్ ద్వారా ఇవ్వబడిన గూగుల్ లింక్ నందు మరియు క్యూఆర్ కోడ్ స్కాన్ ద్వారా తమ దరఖాస్తులను ఆన్లైన్లో సమర్పించవలెను

SCAN ME

✦ దరఖాస్తులు చేసేటప్పుడు విధిగా విద్యార్థి ఆధార్ కార్డు, SSC మార్క్స్ మెమో, క్యాస్ట్ సర్టిఫికెట్ మరియు ఆదాయ ధ్రువీకరణ పత్రములు విధిగా అప్లోడ్ చేయవలెను, లేనియెడల దరఖాస్తులు తిరస్కరించబడతాయి

- ఆధార్ కార్డు లోని అడ్రస్ ఆధారంగా మాత్రమే జిల్లా స్థానికత పరిగణించబడుతుంది
- విద్యార్థుల దరఖాస్తులు అభ్యర్థి యొక్క ఫోటో మరియు సంతకము విధిగా అప్లోడ్ చేయవలెను
- ఆన్లైన్ దరఖాస్తులు తేదీ 28-04-2025 నుండి 7-05-2025 సాయంత్రం 5 గంటల వరకు స్వీకరించబడును

**ప్రవేశ పరీక్ష : ది. 17-05-2025 ఉదయం 10 గంటలకు, తిరుమల విద్యాసంస్థలు, రాజమండ్రి నందు నిర్వహించబడును.**

## ఈ సంవత్సరంలో ఈ స్కీము దరఖాస్తు చేసుకొనుటకు అర్హతలు

- ఎస్సీ జాబితాలో చేర్చబడిన 59 ఉపకులాల విద్యార్థినీ విద్యార్థులు మరియు ఎస్టీ జాబితాలో చేర్చబడిన 32 ఉప కులాల విద్యార్థినీ విద్యార్థులు మరియు బిసి-సి విద్యార్థినీ విద్యార్థులు.
- 2024 2025 విద్యా సంవత్సరంలో 10వ తరగతి పరీక్షలు పాస్ అయి 525 మార్కులు పైబడి సాధించినవారు.
- ఎస్సీ, ఎస్టీ మరియు బిసి-సి కులాలకు చెందిన అనాథలు, సింగల్ పేరెంట్స్ పిల్లలు, నిరుపేదలు.
- తల్లిదండ్రుల వార్షికాదాయము గ్రామీణ ప్రాంతాలలో 1,20,000 పట్టణ ప్రాంతాలలో 1,44,000 రూపాయలు మించని వారు.

## అర్హులు కాని వారు

- ప్రైవేటు మరియు కార్పోరేట్ పాఠశాలల్లో చదివిన పిల్లలు మరియు ఉద్యోగుల పిల్లలు.
- 2025 కు ముందే SSC పరీక్షలు పాస్ అయిన వారు
- ఓపెన్ స్కూల్లో పదో తరగతి పాస్ అయిన వారు.
- జూలై 1వ తేదీ 2025 నాటికి 16 సంవత్సరాలు నిండిన వారు ఈ స్కీమునకు అర్హులు కాదు.

## సెలక్షన్ విధానము

- దరఖాస్తు చేసిన అందరూ అభ్యర్థులకు రాజమండ్రిలో రాత పరీక్ష నిర్వహించబడుతుంది.
- రాత పరీక్షలో సాధించిన మెరిట్ ఆధారంగా వారు కోరుకున్న కాలేజీలో 100% స్కాలర్షిప్ తో ఇంటర్మీడియట్ చదివించడం జరుగుతుంది.
- రాత పరీక్ష లో ఇద్దరూ లేదా అంతకంటే ఎక్కువమంది అభ్యర్థులకు ఒకే విధమైన మార్కులు వచ్చినయెడల SSC లో గణితములో ఎక్కువ మార్కులు సాధించిన అభ్యర్థిని సెలెక్ట్ చేయడం జరుగుతుంది.
- గణితంలో కూడా సమానమైన మార్కులు వచ్చినట్లయితే సైన్స్ లో వచ్చిన మార్కులు ఆధారంగా క్యాండిడేట్ ని సెలక్షన్ చేయడం జరుగుతుంది.
- సైన్స్ లో కూడా సమానమైన మార్కులు వచ్చినట్లయితే ఇంగ్లీషులోని మార్పులు ఆధారంగా సెలక్షన్ జరుగుతుంది.
- ఒకవేళ పై మూడు సబ్జెక్టులలో సమానమైన మార్కులు వచ్చిన ఎడల పుట్టిన తేదీ ఆధారంగా వయసులో పెద్దవారికి సెలక్షన్ ఇవ్వడం జరుగుతుంది.
- సెలెక్ట్ అయిన అభ్యర్థులకు ఫోన్ ద్వారా సమాచారం ఇవ్వడం జరుగుతుంది.
- సెలెక్ట్ అయిన అభ్యర్థులకు కౌన్సిలింగ్ ద్వారా కోరుకున్న కాలేజీలో ప్రవేశం కల్పించడం జరుగుతుంది.

**గమనిక :** దరఖాస్తు తో పాటుగా విధిగా అప్లోడ్ చేయవలసిన సర్టిఫికెట్లు

1) SSC మార్కుల మెమో 2) కుల ధ్రువీకరణ పత్రము 3) ఆదాయ ధ్రువీకరణ పత్రము 4)విద్యార్థి ఆధార్ కార్డు
5) విద్యార్థి పాస్పోర్ట్ సైజ్ ఫోటో

**అసంపూర్తి దరఖాస్తులు మరియు గడువు తర్వాత వచ్చిన దరఖాస్తులు స్వీకరించబడవు. రికమండేషన్లు అనుమతించబడవు.**

Note : **కాకినాడ, తూర్పు గోదావరి, Dr. బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ, పశ్చిమ గోదావరి, ఏలూరు మరియు విశాఖపట్నం జిల్లాల విద్యార్థులు మాత్రమే అర్హులు.**

పూర్తి వివరాలకు సంప్రదించండి

**డోర్ నెం. 62-10-16, సిద్ధార్థ నగర్, రామ్దాస్పేట పోస్ట్, రాజమండ్రి. తూ.గో. జిల్లా.-533103.**

**M. కూర్మారావు గారు**
**Cell : 9959507507**

**J. రూపస్ రావు గారు**
**Cell : 9390059900**

**N. డేవిడ్ రాజు గారు**
**Cell : 7981696481**